ఆగమాగం ఓటేస్తే రైతు బతుకు ఆగమే!

- ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్న జిల్లా రైతాంగం
- ధరణి పోర్టల్‌తో సజావుగా రిజిస్ట్రేషన్ల ప్రక్రియ
- పైసా ఖర్చు లేకుండా రైతులకు అందుతున్న పాస్ పుస్తకాలు
- దానిని రద్దు చేయడమంటే రైతును దగా చేయడమే..
- కాంగ్రెస్ నాయకులకు బుద్ధి చెబుదామంటున్న రైతులు

ధరణికి పైపై భూమాతకు

ఖమ్మం, నవంబర్ 20 (నమస్తే తెలంగాణ ప్రతినిధి) : అస్తవ్యస్తంగా ఉన్న రెవెన్యూ పరిపాలనను శైలిలో గాడిలో పెట్టారు. భూ యజమానులకు పట్టాదారు పాస్ పుస్తకాలు అందించేందుకు.. తహసీల్దార్ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్లు పైసా ఖర్చు లేకుండా చేసేందుకు సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా ధరణి పోర్టల్‌ను తీసుకొచ్చారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ భూములు అమ్ముకోవడం, కొనుగోలు చేసుకోవడం కోసం సురభతరంగా మారింది. ఈ క్రమంలో భూముల విలువ కూడా పెరిగింది. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా సజావుగా నడుస్తున్న ధరణి పోర్టల్‌ పై కన్నేసిన కాంగ్రెస్ దానిని ఎలాగైనా తొలగించాలని కంకణం కట్టుకున్నది. పదే పదే తొలగిస్తామని ఎన్నికల సభలు, సమావేశాల్లో వల్లెవేస్తోంది. దాని స్థానంలో భూమాత పోర్టల్‌ను తీసుకొచ్చి కౌలు రైతు కాలం పెడతామని, పటేల్, పట్వారీ వ్యవస్థను ప్రవేశపెడతామని చెబుతున్నారు. దీంతో జిల్లా రైతులు కాంగ్రెస్ నాయకుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మళ్లీ ఇబ్బందులు పెట్టేందుకు పాత విధానాలు తేవాలని చూస్తున్నారని, అలాంటి వారి మాటలు నమ్మొద్దని అంటున్నారు. కాంగ్రెస్ నాయకుల మాటలపై రైతులు బహిరంగంగానే విమర్శలకు దిగుతున్నారు. వచ్చే ఎన్నికల్లో సదరు పార్టీ నాయకులకు తగిన రీతిలో సమాధానం చెబుతామని హెచ్చరిస్తున్నారు.

- కాంగ్రెస్ తీరుపై రైతుల ఆగ్రహం
- 24 గంటల కరెంటు ఇచ్చే బీఆర్ఎస్‌కే మా మద్దతు
- 3 గంటల విద్యుత్‌తో మూడు రోజులైనా మడి తడవదు
- పెద్ద మోటార్లతో రైతులపై రూ.లక్షకుపైగా ఆర్థిక భారం
- రైతుల వ్యతిరేకి కాంగ్రెస్ అంటున్న కర్షకులు

3 గంటలొద్దు.. 10 హెచ్‌పీ వద్దు

సీఎం కేసీఆర్ వచ్చాకే 24 గంటల కరెంటు

నేను 15 ఏళ్లుగా టీవీ మెకానిక్‌గా పని చేస్తున్నా. 24 గంటల కరెంటు మా ఊళ్లోఎప్పుడూ ూడ లేదు. ఉదయం ఉంటే సాయంత్రం కరెంటు ఉండేది కాదు. కరెంటు సమస్య వల్ల కాలిపోయిన టీవీలు తరచూ రిపేరుకు వస్తూ ఉండేవి. టీవీ రిపేరు చేయాలన్నా కరెంటు లేక ఖాళీగా ఉండే వాళ్లం. దీంతో ఏ పనీ లేక నాకు వృత్తి రాకపోయినా కార్పెంటర్ పనికి కూలికి వెళ్లి వచ్చిన డబ్బులతో కటుంబాన్ని పోషించుకునే వాడిని. తెలంగాణ వచ్చాక కరెంటుకు ఏ ఇబ్బందీ లేదు. అప్పటివరకూ నేను 24 గంటల కరెంటు చూడలేదు. నిత్యం కరెంటు ఉండడంతో పనికి వెళ్లకుండా నా షాపులోనే ఉంటూ టీవీ రిపేర్లు చేసుకుంటున్నా. గృహవసరాలకే కాక వ్యవసాయానికి కూడా 24 గంటలు కరెంటు ఇస్తుండడంతో రైతులూ ఆనందంగా ఉన్నారు.

-షేక్ మైబూ టీవీ మెకానిక్, ముదిగొండ

రైతులను ఆగం చేసేందుకు కుట్ర

సీఎం కేసీఆర్ పుణ్యాన ఇప్పుడు రైతులకు పుష్కలంగా కరెంట్ అందుతున్నది. భూమి తగాదాలు పూర్తిగా తగ్గిపోయాయి. ఎప్పుడు స్టార్టర్ ఒత్తితే అప్పుడు మోటర్లు నీళ్ల పోస్తున్నాయి. 24 గంటల కరెంట్ రావడం వల్ల ఎవరు ఎప్పుడు వీలుపడితే అప్పుడు మోటర్లు ఆన్ చేస్తున్నారు. ట్రాన్స్‌ఫార్మర్లు, మోటర్లు కాలిపోవడం లేదు. ఈ పద్ధతిని తీసివేసి మూడు గంటల కరెంట్ అనడం సరికాదు. 10హెచ్‌పీ మోటర్లు అందరూ పెడితే ఒక్కసారి ఆన్‌చేస్తే ఒక్క ట్రాన్స్‌ఫార్మర్ కూడా మిగలదు. కాంగ్రెస్ నాయకుల మాటలు వింటుంటే రైతులను ఆగం చేసేందుకు కుట్రలు పన్నుతున్నట్లు ఉంది. రైతుల అవసరాలకు తగిన రీతిలో బీఆర్ఎస్ పాలన ఉంటే.. కాంగ్రెస్ ఏదో కిరికిరి పెట్టాలని చూస్తుంది. వాళ్ల మాటలను ఏ ఒక్కరూ నమ్మే పరిస్థితిలో లేదు.

-కొత్తా రవి, రైతు, పొన్నెకల్, ఖమ్మం రూరల్

ఆ బాధలు మాకొద్దు..

కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే కరెంట్ కష్టాలు మళ్లొస్తాయి. గతంలో రాత్రి కరెంట్‌లో అనేక ఇక్కట్లు పడ్డాం. మళ్లీ ఆ బాధలు మాకొద్దు. కాంగ్రెస్ వాళ్లు మూడు గంటలు కరెంట్ సరిపోతుందంటున్నారు. అలా అయితే మా పొలాలు, తోటలకు నీరు సరిపోదు. గతంలో ఇలాంటి ఇబ్బందులు చాలా పడ్డాం. మాకున్న భూమిలో కూరగాయల తోట వేసుకున్నాం. కరెంట్ కోతలు ఉంటే ఏ పంట పండించుకోలేం. తెలంగాణ ప్రభుత్వం ఇస్తున్న కరెంట్ చాలా బాగుంది. కోతల్లేని కరెంట్‌తో పంటలు బాగా పండుతున్నాయి. బీఆర్ఎస్ ప్రభుత్వంలో సాగుకు ఎలాంటి ఇబ్బందులు లేవు.

-వడ్డీ ప్రసాద్, రైతు, ధర్మాతండా, కూసుమంచి మండలం

మడి కూడా తడవదు

కాంగ్రెస్ నాయకులు అవగాహన రాహిత్యంగా మాట్లాడుతున్నారు. పొలాలకు 10హెచ్‌పీ విద్యుత్ మోటర్లు బిగిస్తే బోర్లు ఎండిపోతాయి. కాంగ్రెస్ నాయకులకు వ్యవసాయంలో బాధలు తెలియవు. 10హెచ్‌పీ మోటర్లతో లోడ్ పడి ట్రాన్స్‌ఫార్మర్‌పై పేలిపోయే ప్రమాదం ఉంది. తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న 24 గంటల కరెంట్‌తో రైతులందరం సంతోషంగా వ్యవసాయం సాగు చేసుకుంటున్నాం. మూడు గంటలు కరెంట్ వ్యవసాయానికి ఏ మూలకూ సరిపోదు. కనీసం మడి కూడా తడవదు.

-రావి శ్రీనివాసరావు, రైతు, రామన్నపాలెం, వేంసూరు మండలం

ఇబ్బంది లేకుండా వ్యాపారం

అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ అందుకుంటడంతో వ్యాపారం సజావుగా సాగుతున్నది. గతంలో పాన్ షాపులో కుర్చుంటే ఎప్పుడు కరెంట్ వస్తుందో తెలియక అసహనానికి గురయ్యేవాడిని. ఇప్పుడు ఆ రంది లేదు. ఇదంతా సీఎం కేసీఆర్ ప్రభుత్వం ఘనత. వ్యాపారులకే కాకుండా రైతులకు ఎంతో మేలు జరుగుతోంది. నిరంతర విద్యుత్ అందించడంలో యావత్ దేశానికే తెలంగాణే రోల్ మోడల్‌గా ఉంటుంది. కోతలు లేకుండా విద్యుత్ అందిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ధన్యవాదాలు.

-మట్టా రాజేశ్, పాన్‌షాపు యజమాని, పీ.ఎం.బంజర

కాంగ్రెసోళ్ల మాటలు నమ్మొద్దు

24 గంటల విద్యుత్ నిరంతరాయంగా ఇవ్వడం వల్ల వ్యవసాయ రంగం మరింత అభివృద్ధి చెందింది. ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల కష్టసుఖాలు తెలుసుకున్న మహానుభావుడు. రైతుల పంటలు దెబ్బతినకుండా 24 గంటలు విద్యుత్ ఇవ్వడం ద్వారా రైతును రాజును చేసినట్టైంది. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మూడు గంటలు విద్యుత్ సరిపోతుందన్న రేవంత్‌రెడ్డి మాటలు విని తెలంగాణ ప్రజలు ఆగం కావొద్దు. కేసీఆర్‌తోనే తెలు సంక్షేమ రాజ్యం ఏర్పడుతుంది. కాంగ్రెస్ మాటలు నమ్మి రైతులు మోసపోవద్దు. రైతులందరూ బీఆర్ఎస్ పక్షానే నిలబడాలి.

-తూము వీరభద్రరావు, మిట్టపల్లి, తల్లాడ మండలం

కాంగ్రెస్ కాలంలో చీకటి కష్టాలు

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో చీకటి కష్టాలను కళ్లారా చూశాం. విద్యుత్ వస్తూ.. పోతుండడంతో మోటర్లు ఇబ్బందులు పెట్టేవి. రాత్రింబవళ్లు వరి పైరు పండించుకునేందుకు వంతులవారీగా రేగా పొలాల్లో జాగారాలు చేశాం. ఏటా మోటర్ల మరమ్మతు కోసమే తిరగాల్సి వచ్చేది. అన్ని కష్టాలుపడ్డ రైతులు నేడు తెలంగాణ ప్రభుత్వంలో కేసీఆర్ దయవల్ల నిరంతర విద్యుత్ రావడం వల్ల రైతులు బాధలు తీరాయి. కరెంట్ ఉంటే వేసిన పంటను ఎంత ఇబ్బంది పడైనా కాపాడుకునే ధైర్యం వచ్చింది. ఎవరెన్ని చెప్పినా విద్యుత్ అందించడంలో కేసీఆరేయే మొనగాడు. ఇది యావత్ సమాజం ఒప్పుకొని తీరాల్సిందే.

-లగడపాటి శ్రీను, రైతు, గణేశ్‌పాడు

ధరణితోనే కష్టాలు తీరినయ్

ధరణితోనే మా భూములు మాకు ఎలాంటి పైరవీకారులు లేకుండా పుస్తకాలు వచ్చాయి. గతంలో పటేల్, పట్వారీ వ్యవస్థ ఉండేది. కానీ.. నేడు అలాంటిదేమీ లేకుండా పైరవీకారుల లేకుండా భూములు ఎక్కుతున్నాయి. సీఎం కేసీఆర్ వచ్చిన తర్వాత రైతులకు పాస్‌పుస్తకాల విషయంలో ఎలాంటి ఇబ్బంది లేకుండా పోయింది. పేద, సన్నకారు రైతులకు లాభం జరిగింది. పేదల భూముల విషయంలో ధరణి రావడంతో కష్టాలు తీరాయి. కాంగ్రెస్ వస్తే ధరణి తీసేస్తాం అంటున్నది. అదే జరిగితే మళ్లీ పైరవీకార్ల వ్యవస్థ వస్తుంది.

-నలబోలు వెంకట్‌రెడ్డి, రైతు, జక్కేపల్లి, కూసుమంచి మండలం

ధరణితోనే రైతులకు మేలు

తెలంగాణ ప్రభుత్వం తెచ్చిన ధరణి వల్ల రైతులకు మేలు జరిగింది. ప్రతి రైతులకు భూహక్కులు సక్రమించాయి. మనం ఎప్పుడు కావాలంటే అప్పుడు ఈ పహాణీ పొంది ఉపయోగించుకోవచ్చు. గంటల్లోనే భూమి రిజిస్ట్రేషన్లు పూర్తవుతున్నాయి. తేలికగా భూమి బదిలీ జరుగుతుంది. దళారుల ప్రమేయం ఉండదు. రైతు ప్రమేయం లేకుండా భూమి అతడి పేరు నుంచి మార్పు చేయడం ఎవరితరం కాదు. అలాంటి ధరణిని రద్దు చేసి పాత పద్ధతి పెడితే రైతులకు తీవ్ర నష్టం జరుగుతుంది. ధరణిని రద్దు చేస్తామంటున్న కాంగ్రెస్‌ను అధికారంలోకి రానివ్వొద్దు. ధరణి ఉండాలంటే బీఆర్ఎస్‌నే గెలిపించుకోవాలి.

-బానోత్ పూర్ణచందర్‌రావు, రైతు, కుక్కలతండా

ధరణిపోతే అధోగతే

తెలంగాణ రాక ముందు నాకున్న వ్యవసాయ భూమి అంతా దస్తావేజులమీదే ఉంది. తెలంగాణ ఏర్పడిన తర్వాత నా పాలమంతా రికార్డులకు ఎక్కింది పాస్‌బుక్ ఇచ్చారు.

పాస్‌బుక్ చేతికొచ్చింది..

రైతుబంధు కూడా అందుకుంటున్నా. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి పోర్టల్ ద్వారా రైతుల భూముల రికార్డులు భద్రంగా ఉన్నాయి. కేసీఆర్ ప్రభుత్వంలో రైతులకు అన్నివిధాలా సంతోషంగా ఉంది. మళ్లీ సీఎంగా కేసీఆర్ వస్తేనే రైతులకు బాధలు తప్పుతాయి.

-పమ్మి కృష్ణయ్య, రైతు, కాకర్లపల్లి, సత్తుపల్లి మండలం

కౌల్దారు చట్టానికే కాంగ్రెస్ పన్నాగం

పాత విధానానికి సంబంధించిన కౌలుదారు చట్టం తీసుకొచ్చేందుకే కాంగ్రెస్ నాయకులు పన్నాగం పండుతున్నట్లు ఉంది. అనేక సమస్యలకు తెలంగాణ ప్రభుత్వం తీసుకవచ్చిన ధరణి పరిష్కారం చూపింది. ఇప్పుడు గ్రామాలలో సన్నా,చిన్నాకారు రైతులందరు ఏ ఇబ్బందులు లేకుండా ఉన్నారు. అందరి భూములకు ధరణి రక్షణ కవచంగా ఉంది. ఇట్లాంటి పరిస్థితిలో మళ్లీ పాత పద్ధతి తీసుకరావడం అంటే గొడవలు సృష్టించేందకు అర్థం అవుతుంది. ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకులు రైతుల ఆలోచనలు పరిగణంలోకి తీసుకోవాలి. లేకపోతే వచ్చే ఎన్నికలలో సరైన రీతిలో బుద్ధి చెబుతారు.

-మట్టా వెంకటేశ్వరరావు, రైతు, యం వెంకటయపాలెం

భూమాతతో ఆందోళనగా ఉంది

ధరణి స్థానంలో కాంగ్రెస్ నాయకులు భూమాత పోర్టల్ తీసుకొస్తామని ప్రకటన చేయడం ఆందోళనగా ఉంది. మళ్లీ పాత రోజులు వస్తాయేమో.. రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తుందేమోనని రైతులు ఆలోచనలో పడ్డారు. ధరణి పోర్టల్ విధానం వల్ల మా రికార్డులు భద్రంగా ఉన్నాయి. భూమాత పోర్టల్ వీరుతో కౌలు, అనుభవదారుల కాలమ్స్ ఏర్పాటు చేసి రికార్డులు తారుమారు చేస్తేమోనని భయంగా ఉంది. తెలంగాణ ప్రభుత్వం తెచ్చిన ధరణి పోర్టల్ మా భూములకు శ్రీరామరక్ష.

-పంతంగి సాంబయ్య, రైతు, మాటూరుపేట, మధిర మండలం

దళారీ వ్యవస్థను తెచ్చేందుకే..

మా కుటుంబానికి వ్యవసా యమే జీవనాధారం. మాకు ఐదెకరాల వ్యవసాయ భూమి ఉంది. ధరణి పోర్టల్ రాకముందు రెవెన్యూ రికార్డుల్లో వారసత్వ భూమికి పట్టాలిచ్చేందుకు గత కాంగ్రెస్ ప్రభుత్వం హాయాంలో దళారీ వ్యవస్థ కొనసాగినది. ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం హయాంలో ధరణి పోర్టల్ ద్వారా నాకు అన్ని రకాల భూమి హక్కు పత్రాలు లభించాయి. గతంలో ఎమ్మార్వో కార్యాలయం చుట్టూ తిరిగి నానా ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి. ఇప్పుడు మీసేవలో అన్ని రకాల పత్రాలు లభించడంతో ఆనందంగా ఉంది. ధరణి పోర్టల్‌నే కొనసాగించాలని కోరుకుంటున్నా. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన ధరణి పోర్టల్‌తోనే నిజమైన రైతులకు న్యాయం జరుగుతుంది.

- తన్నీరు నాగేశ్వరరావు, రైతు, వైరా

ఏమార్చేందుకే భూమాత పోర్టల్

ధరణి పోర్టల్‌ను తీసివేసి దాని స్థానంలో కాంగ్రెస్ భూమాత పోర్టల్ ప్రవేశపెడతామని చెప్పడం రైతులను ఏమార్చడమే. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ధరణి పోర్టల్ రావడంతో రైతులకు అన్ని రకాలుగా సౌకర్యంగా ఉంది. రిజిస్ట్రేషన్లు సైతం తహసీల్దార్ కార్యాలయంలోనే కొనసాగుతున్నాయి. భూమాత పోర్టల్‌ను తీసుకొస్తామన్న కాంగ్రెస్ నాయకులకు రైతులే బుద్ధి చెప్పాలి. భూమాత పోర్టల్ ద్వారా భూములు కౌలు రైతుల చేతుల్లోకి వెళ్లే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. భూమాత పోర్టల్ వద్దని ముక్తకంఠంతో రైతులు చెబుతున్నారు. **-దొంతెబోయిన గోపి, రైతు, వైరా**

అప్పుడు పంటలు వదిలేసుకున్నాం..

వ్యవసాయాన్నే నమ్ముకున్న రైతులు గతంలో నాట్లు వేసి దేవుడా నీవే దిక్కు అంటూ ఆకాశం వైపు చూడడం తప్ప చేసేదేమీ లేదు. అరకొర విద్యుత్ వస్తున్నప్పటికీ మోటర్లన్నీ ఒక్కసారిగా స్విచ్ ఆన్ చేయడంతో కొన్ని మోటర్లు కాలిపోవడం, కొన్ని ఇబ్బంది పెట్టడం ఇబ్బందిగా మారేది. వర్షాలు కురిస్తే పంటలు పండుతాయి.. లేకపోతే వదిలేద్దామనే పరిస్థితి. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ఏ ఒక్క ఎకరం కూడా ఇంత వరకు ఎండిపోయిన దాఖలాలు లేవు. తెలంగాణ వస్తే ఇంత ఉపయోగం ఉంటుందనేది నేడు రైతులకు కళ్లారా కనిపిస్తుంది. సీఎం కేసీఆర్ 24 గంటల విద్యుత్ ఇవ్వడం వల్ల రెండు పంటలు పండుతున్నాయి. **-కొండేపాటి సాంబశివ రావు, రైతు, రేమిడిచర్ల, ఎర్రుపాలెం మండలం**

ఎకరానికి మూడు రోజులు పట్టేది

ఉమ్మడి పాలనలో విద్యుత్ మోటర్ల వద్ద కాపలా ఉండేందుకు రైతులు రేయింబవళ్లు కష్టపడ్డారు. పొలాలకు నీళ్లు పెట్టేందుకు వెళ్లే క్రమంలో పాములను కళ్లారా చూస్తూ భీక్కుబీక్కుమంటూ వెళ్లాల్సిన పరిస్థితి ఉండేది. ఎకరం నీళ్లు పెట్టాలంటే దాదాపు మూడు రోజులు రేయింబవళ్లు కష్టపడితేనే నీళ్లు పట్టేది. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత సీఎం కేసీఆర్ పాలకుల 24 గంటలు కరెంట్ ఇవ్వడంతో సమృద్ధిగా నీటిని అందించగలుగుతున్నాం. ఆనాడు కష్టాన్ని చూశాం.. ఈనాడు సౌలభ్యాన్ని చూస్తున్నాం.

-శీలం శేషిరెడ్డి, రైతు, లక్ష్మీపురం, ఎర్రుపాలెం మండలం

చీకటి రోజులు రావొద్దు

తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతులకు 24 గంటల విద్యుత్ ఇస్తుండడంతో వ్యవసాయం పండుగలా మారింది. నిరంతర విద్యుత్ సరఫరా కావడంతో నాకున్న పదికరాల వరి పొలం, పదికరాల పొమాయిల్ తోటలో బోర్ల ద్వారా ఏ రందీ లేకుండా రెండు పంటలు పండించుకుంటున్నా. కాంగ్రెస్ వస్తే మళ్లీ పాతరోజులే వస్తాయి. అలాంటి చీకటి రోజులు రావద్దు. మళ్లీ కేసీఆరే రావాలి. కేసీఆర్ అధికారంలోకి వస్తే రైతుకు కొండంత అండ.

-కొప్పల రమేశ్, రైతు, కాకర్లపల్లి, సత్తుపల్లి మండలం

కాంగ్రెసొస్తే కరెంటు అంతే..

నాకు మూడెకరాల పొలం ఉంది. నిరంతరాయంగా కరెంటు సరఫరా అవుతుండడంతో రెండు పంటలు పుష్కలంగా పండుతున్నాయి.సీఎం కేసీఆర్ 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తుండడంతో ఉన్నాహంగా రెండు పంటలు పండించుకుంటున్నాం. మోరోక్క పంట పెట్టుబడి సాయం కూడా చేతికందడంతో వ్యవసాయం పండుగలా ఉంది. కాంగ్రెసోళ్లు వస్తే కరెంటు ఉంటుందో.. ఉండదో నమ్మకం లేదు.

-మిరియాల వెంకటేశ్, రైతు, సత్యంపేట, సత్తుపల్లి మండలం